క్లుప్తంగా

జగనన్న గోరుముద్దతో పౌష్టికాహారం



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి

ఇచ్ఛాపురం రూరల్: రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న జగనన్న గోరు ముద్ద పథకంతో విద్యార్థులకు పౌష్టికాహారం లభిస్తోందని సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్ రెడ్డి అన్నారు. మండలంలోని లొద్దపుట్టి ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకాన్ని గురువారం పరిశీలించారు. విద్యాశాఖ ఆదేశాల మేరకు పాఠశాలల్లో నూతన మెనూ అమలుచేసే బాధ్యత సంబంధిత హెచ్‌ఎంలపై ఉందన్నారు. ఆయనతో పాటు ఉన్నత పాఠశాల హెచ్‌ఎం గొర్లె తిరుమలరావు, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం శాంతి కుమారి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆశి దాలయ్యరెడ్డి, పంది అప్పారావులు ఉన్నారు.

గ్రామ సచివాలయాల తనిఖీ

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని ధర్మపురం, తులసిగాం, కొఠారీ, ఈదుపురం గ్రామ సచివాలయాలను ఎంపీడీవో కె.రామారావు గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయాల ద్వారా ప్రజలకు అందుతున్న పౌర సేవలపై ఆరా తీశారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని, అందుకు ఎప్పటికప్పుడు ప్రజలకు వలంటీర్లతో సమావేశాల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు.

న్యాయవాది హత్యపై నిరసన



నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

కాశీబుగ్గ: తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లాలో న్యాయవాది నరపాక సురేంద్ర హత్యను పలాస బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి కోర్టు ముందు గురువారం నిరసన తెలిపారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ముద్దాయిల తరపున కేసులు వాదించకూడదని తీర్మానించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తాండ్ర మురళి, కార్యదర్శి పిండి వెంకట్రావు, పీఎల్ నారాయణ, ఎల్.చంద్రశేఖర్‌రావు, జీఎంఎస్ అనిల్‌రాజు, బి.కాళిదాసు, రజినికుమార్, చిట్టిబాబు, గణేష్, శ్యామ్, మోహన్‌రావు, బీకేఆర్ పట్నాయక్, లక్ష్మీ, ఉషారాణి, దివ్య, ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సక్రమంగా విధులు నిర్వహించాలి

మందస: ఆర్‌బీకేల్లో పనిచేసే సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించాలని వ్యవసాయాధికారి కె.నాగరాజు సూచించారు. మండలంలోని దున్నవూరు, భేతాళపురం, హరిపురం ఆర్బీకేలను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ అన్నదాతను ఆదుకోవడానికి ప్రభుత్వం చేస్తున్న కృషి, లక్ష్యాలను నెరవేర్చేలా చూడాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను పూర్తిస్థాయిలో రైతులకు వివరించి, పథకాలు వారికి అందేలా చేయాలన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి బల్లు జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

మహిళా భద్రతపై అవగాహన

కాశీబుగ్గ: పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మహిళల భద్రతపై స్ఫూర్తి పోలీసు బృందం సభ్యులు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ఆకతాయిలు ఇబ్బందులకు గురిచేస్తే తల్లిదండ్రులు, అధ్యాపకులు, పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పోలీసు బృందం సభ్యులు బి.అనూష, టి.కుసుమలత, ఇ.ఈశ్వరి, ఎం.కుమారి, కె.జీవరత్నం, వి.రవి, సత్తిరాజు, జంగమయ్య, మురళి, కళాశాల ప్రిన్సిపాల్ బాడ వెంకటమోహన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు కొండల మధుబాబు, తమ్మినేని వాసుదేవరావు, తమ్మినాన పాపారావు తదితరులు పాల్గొన్నారు.

నేత్రాలను పరిరక్షించుకోవాలి

కంచిలి: నేత్రాలను పరిరక్షించుకోవాలని ఆరోగ్య వరం కంటి ఆస్పత్రి వైద్య సహాయకుడు వి.కిరణ్‌కుమార్ సూచించారు. మండలంలోని డి.జి.పురం గ్రామంలో సోంపేట ఆరోగ్యవరం కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. 7గురుకి శస్త్ర చికిత్సలు అవసరం కాగా, మరో ఐదుగురికి కళ్లద్దాలు అవసరమని గుర్తించారు. రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రుషికేశ్ పాత్రో, ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విజయమే లక్ష్యంగా...!

జిల్లాలో వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాలకు అధ్యక్షులను నియమించిన విషయం తెలిసిందే. వీరంతా గురువారం మాట్లాడుతూ.. పార్టీ ప్రతిష్టతకు, బలోపేతానికి కృషి చేస్తామని తెలియజేశారు. తమపై నమ్మకముంచి బాధ్యతలను అప్పగించిన జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

– సాక్షి నెట్‌వర్క్

పార్టీ పటిష్టతకు కృషి



వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం(పబ్లిసిటీ వింగ్) అధ్యక్షుడిగా ఎన్నికవ్వడం ఆనందంగా ఉంది. పార్టీ నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టేందుకు కృషి చేస్తాను. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పార్టీ కార్యక్రమాలను నాయకులు, కార్యకర్తల సాయంతో విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తాం. నాపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, మంత్రులు ధర్మాన ప్రసాదరావు, సీదిరి అప్పలరాజు తదితర నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

– తాడి ఆదిరెడ్డి, వైఎస్సార్‌సీపీ పబ్లిసిటీ విభాగం అధ్యక్షుడు

అవగాహన కల్పిస్తాం



పార్టీ క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా నన్ను నియమించడం ఆనందంగా ఉంది. రాష్ట్ర ప్రజల కోసం ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తాం. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి సమష్టిగా కృషి చేస్తాం. నాకు అవకాశం కల్పించిన పార్టీ పెద్దలకు రుణపడి ఉంటాను.

– ప్రతి అన్వేష్, వైఎస్సార్‌సీపీ క్రిస్టియన్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు

మహిళాభివృద్ధికి కృషి



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తోంది. పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా సంక్షేమ పథకాలపై మహిళలకు మరింత అవగాహన కల్పించే దిశగా పనిచేస్తాను. గతంలో ఎన్నడూ లేనివిధంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో మహిళలు ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నారు. మహిళలంతా సీఎం వైఎస్ జగన్ వెంట ఉన్నారనే విషయాన్ని నిరూపించే విధంగా పనిచేస్తాను. ఎంతో నమ్మకంతో పదవి రావడానికి కృషి చేసిన పెద్దలకు రుణపడి ఉంటాను.

– చింతాడ మంజు, వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు

కృతజ్ఞతలు



నన్ను వైఎస్సార్‌సీపీ డాక్టర్స్ వింగ్ జిల్లా అధ్యక్షునిగా ఎంపిక చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, జిల్లా పార్టీ అధ్యక్షుడు కృష్ణదాస్‌కు కృతజ్ఞతలు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ అభివృద్ధికి కృషి చేస్తాను. బీసీలకు గతంలో ఏ ముఖ్యమంత్రీ ఇవ్వని గౌరవం జగన్‌మోహన్‌రెడ్డి ఇస్తున్నారు. ఆయనకు రుణపడి ఉంటాం.

– డాక్టర్ చింతాడ వరుణ్, వైఎస్సార్‌సీపీ డాక్టర్స్ వింగ్ జిల్లా అధ్యక్షుడు

బాధ్యత పెరిగింది



వైఎస్సార్‌సీపీలో కష్టపడిన వారికి తప్పకుండా గుర్తింపు లభిస్తుందని మరోసారి రుజువైంది. వైశ్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పలాస నియోజకవర్గంలో పనిచేసిన నన్ను మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు గుర్తించి పార్టీ జిల్లా యువజన విభాగ కార్యదర్శిగా అవకాశం కల్పించారు. మరలా ఇప్పుడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా చేయడంతో మరింత బాధ్యత పెరిగింది. జిల్లాలో ఉన్నటువంటి వర్తకులను ఒక్కతాటిపైకి తీసుకొచ్చి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తాను.

బెల్లాల శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు

కృష్ణదాస్‌ను కలిసిన నాయకులు

ధర్మాన కృష్ణదాస్‌తో కోటబొమ్మాళి నాయకులు



కోటబొమ్మాళి: వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్‌ను మబగాంలో కోటబొమ్మాళికి చెందిన పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు గురువారం కలిశారు. మండలానికి చెందిన చింతాడ వరుణ్‌ను వైఎస్సార్‌సీపీ డాక్టర్స్ వింగ్ జిల్లా అధ్యక్షునిగా ఎంపిక చేయడంపై కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్స్ వింగ్ జిల్లా అధ్యక్షుడు చింతాడ వరుణ్, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.హేమసుందరరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు పేడాడ వెంకటరావు, ఎస్.వినోద్, తర్ర మణ, చింతాడ అనిరుద్రుడు పాల్గొన్నారు.

పార్టీ విజయానికి కృషి



నన్ను పార్టీ సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడిగా నియమించడం ఆనందంగా ఉంది. పదవి నాకు మరింత బాధ్యత పెంచింది. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఆయా ఎమ్మెల్యేల కింద పనిచేసే సాంస్కృతిక బృందాలను ఏర్పాటు చేసి, వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేస్తాను. పదవి రావడానికి సహకరించిన పెద్దలకు రుణపడి ఉంటాను.

ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, వైఎస్సార్‌సీపీ జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు

ధన్యవాదాలు



నాకు వైఎస్సార్‌సీపీ గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షునిగా నియమించిన డైనమిక్ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు. పార్టీ అప్పగించిన బాధ్యతలను పక్కాగా నిర్వహించి అభివృద్ధికి కృషి చేస్తాను. జిల్లాలోని తెలగ కులస్తులను గుర్తించి ఈ పదవి ఇవ్వడానికి సహకరించిన నాయకులకు రుణపడి ఉంటాను.

– రొక్కం సూర్యప్రకాష్‌రావు, వైఎస్సార్‌సీపీ గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షుడు

దివ్యాంగుల అభివృద్ధికి కృషి



పార్టీ అప్పగించిన బాధ్యతలతో దివ్యాంగుల అభివృద్ధికి కృషి చేస్తాను. సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్రంలో పాలన సాగుతోంది. నాపై నమ్మకంతో పదవి ఇచ్చిన పార్టీ పెద్దలకు ధన్యవాదాలు.

– అట్టాడ మురళీ మోహన్‌రావు, వైఎస్సార్‌సీపీ జిల్లా వికలాంగుల విభాగం అధ్యక్షుడు

ప్రజలతో మమేకమవ్వాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

- ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

సంతబొమ్మాళి: సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ సూచించారు. మండలంలోని సంతబొమ్మాళి, గోవిందపురం సచివాలయాల పరిధిలో కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లతో సమీక్ష సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గానికి వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.1,026 కోట్లు అందించామని, రానున్న 15 నెలల్లో మరో రూ.400 కోట్లు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్నామని తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో టెక్కలి నియోజకవర్గాన్ని భారీ మెజారిటీతో గెలిచి జగనన్నకు కానుకగా ఇద్దామని పిలుపునిచ్చారు. అచ్చెన్నాయుడు స్వగ్రామం నిమ్మాడలోనూ రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, ఎంపీపీ మేరుగు రాజేశ్వరి, పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, సర్పంచ్‌లు రెయ్యి రామిరెడ్డి, కె.లక్ష్మి, మండల సచివాలయ కన్వీనర్ ఎం.భాస్కరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రెయ్యి ప్రసాదరెడ్డి, అట్టాడ రాంప్రసాద్, పిలక రవికుమార్‌రెడ్డి, ఎల్.రాములు, బి.సుధాకర్, అంగ అప్పారావు, కె.సతీష్, ఎస్.భీమారావు, పి.రామకృష్ణ, ఎం.అప్పారావు, ఎన్ని మన్మథరావు తదితరులు పాల్గొన్నారు.

‘శిష్టకరణాలను ఆదుకున్నది వైఎస్ కుటుంబమే’



మాట్లాడుతున్న సదాశివుణి కృష్ణ

కోటబొమ్మాళి: రాష్ట్రంలోని శిష్టకరణాలను ఆదుకున్నది వైఎస్ కుటుంబమేనని శిష్టకరణాల కార్పొరేషన్ డైరెక్టర్, రాష్ట్ర శిష్టకరణాల సంఘ కార్యదర్శి సదాశివుణి కృష్ణ అన్నారు. వైఎస్సార్‌సీపీ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా కోటబొమ్మాళిలో గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శిష్టకరణాలకు ఓసీ నుంచి బీసీ–డీ కేటగిరి రిజర్వేషన్ కల్పించారని, ఆయన తనయుడు ప్రస్తుత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో విశ్రాంత ఎంపీడీవో డబ్బీరు రఘు, వార్డు సభ్యుడు డబ్బీరు ప్రదీప్ పాల్గొన్నారు.

యాదవులకు దక్కిన గౌరవం



ఎమ్మెల్సీ అభ్యర్థి నర్తు రామారావును సన్మానిస్తున్న నాయకులు

- కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్

నందిగాం: స్థానిక సంస్థల కోటాలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నర్తు రామారావుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవకాశం ఇవ్వడం యాదవులకు ఆయన ఇచ్చిన గౌరవానికి నిదర్శనమని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయానికి ఎమ్మెల్సీ అభ్యర్థి నర్తు రామారావు, రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి గురువారం విచ్చేసిన సందర్భంగా ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తితో కలిసి వారిని సన్మానించారు. కార్యక్రమంలో తెంబూరు పీఏసీఎస్ చైర్మన్ కురమాన బాలకృష్ణారావు, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితులు చిన్ని జోగారావు యాదవ్, నాయకులు జడపాల సంజీవరావు, అంబోడి విష్ణు, రేగల కూర్మారావు, తమిరె దేవేంద్ర, కింతల శేషగిరి, బోరుభద్ర సోమేశ్వరరావు, మళ్ల సీతారాం, తమిరె రాజు, రోణంకి ధర్మారావు, పేరాడ రమేష్, బుజ్జిదొర, కొప్పల ధనుష్, బగాతి జీవన్ తదితరులు పాల్గొన్నారు.

దూరవిద్యలో అడ్మిషన్లు

వజ్రపుకొత్తూరు: జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ చదివి డ్రాపౌట్స్‌గా ఉండిపోయిన విద్యార్థులకు ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా దూరవిద్యలో అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు పూండి- గోవిందపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.రమేష్ పట్నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించి, ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లు పొంది కళాలలకు హాజరవ్వనివారు, చదువును మధ్యలో ఆపివేసినవారు, 60 శాతం కంటే తక్కువ హాజరు ఉన్న విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

కాశీబుగ్గ: డ్రాపౌట్స్ విద్యార్థులకు దూరవిద్య ద్వారా అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు పలాస జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటమోహన్ తెలిపారు. ఈనెల 21 నుంచి 27 వర కు అడ్మిషన్లు పొందేందుకు అవకాశం ఉందన్నారు.

‘సీఎంకు రుణపడి ఉంటాం’

వజ్రపుకొత్తూరు రూరల్: స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నర్తు రామారావును ప్రకటించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటామని పలాస నియోజకవర్గ యాదవ సేవాదళం ఇన్‌చార్జి చొళ్ల మోహన్‌రావు అన్నారు. బెండిలో గురువారం ఆయన మాట్లాడుతూ వెనుకబడిన యాదవ సామాజికవర్గానికి ప్రాధాన్యత కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆయనతో పాటు మందస మండల అధ్యక్షుడు బంగారు వైకుంఠరావు, పలాస మండల అధ్యక్షుడు కేశవరావు ఉన్నారు.

సీపీఎస్ రద్దు చేయాలని నిరసన

కోటబొమ్మాళి: ప్రభుత్వం తక్షణమే సీపీఎస్ రద్దుచేసి, 12వ వేతన సవరణ సంఘాన్ని నియమించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు గురువారం నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ జామి ఈశ్వరమ్మకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దవళ సరస్వతి పాల్గొన్నారు.

వాహనాల వేలంపాట నేడు

కంచిలి: స్థానిక పోలీసుస్టేషన్ ఆవరణలో శుక్రవారం ఉదయం 11 గంటలకు 3 ద్విచక్ర వాహనాలకు వేలంపాట నిర్వహించనున్నట్లు ఎస్ఐ చిరంజీవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంపాటలో పాల్గొనేవారు ఆధార్ కార్డు జిరాక్స్‌తో పాటు రూ.1,000ల డిపాజిట్ ముందుగా చెల్లించాలని సూచించారు. ఆసక్తి ఉన్నవారు వినియోగించుకోవాలన్నారు.

ఉపాధి పనులు వినియోగించుకోవాలి

కంచిలి: ఉపాధి హామీ పథకం పనులను వేతనదారులు వినియోగించుకోవాలని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి సూచించారు. మండలంలోని కొల్లూరు పంచాయతీలో ఉపాధి పనులను సర్పంచ్ రేఖాలక్ష్మీనారాయణతో కలిసి గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గేదెల దాలయ్య, పార్టీ నాయకులు నూకయ్య, రవికుమార్, విశ్వనాథం, ధర్మరాజు, లక్ష్మీనారాయణ, దామోదర్, జగన్ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

సోంపేట: మండలంలోని శారదాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి విద్యార్థులకు జైభీమ్ సేన ఆధ్వర్యంలో జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష స్టడీ మెటీరియల్ గురువారం పంపిణీ చేశారు. విద్యార్థుల ఉన్నతాభివృద్ధికి జైభీమ్ సేన తనవంతు కృషి చేస్తుందని సంఘ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బుష్క ఈశ్వరరావు, దిస్క రవి పాల్గొన్నారు.

‘అందరి భాగస్వామ్యం అవసరం’

ఇచ్ఛాపురం రూరల్: సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను చేరుకునేందుకు అందరి భాగస్వామ్యం అవసరమని ఇచ్ఛాపురం రూరల్ సీడీపీవో పురాణం నాగరాణి అన్నారు. స్థానిక రూరల్ ఐసీడీఎస్ కార్యాలయంలో ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి మండలాల పరిధిలో ఉన్న సూపర్‌వైజర్లతో సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రక్తహీనత, పోషకాహార లోపంతో బాధపడుతున్న గర్భిణులు, బాలింతలు, బాలబాలికల వివరాలపై ఇంటింటా సర్వే నిర్వహించి వారి ఆధార్ కార్డులను ఎస్‌డీసీ యాప్‌లో అనుసంధానం చేయాలని సూచించారు.

ఆర్థిక సాయం అందజేత

సోంపేట: మండలంలోని జింకిభద్ర గ్రామానికి చెందిన కళాకారుడు రాయల నర్సింహమూర్తి ఇటీవల కిడ్నీవ్యాధితో మృతి చెందాడు. నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి కావడంతో నియోజకవర్గంలోని పలువురు కళాకారులు గురువారం అతని కుటుంబానికి రూ.15 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో కళాకారులు పిలక సోమేష్, దేవేంద్రనాద్ పండా, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు

వజ్రపుకొత్తూరు: మండలంలోని పూండి 33/11కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ శాఖ టెక్కలి ఈఈ వీఏ రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏబీ స్విచ్‌ల రీప్లేస్‌మెంట్, లైటినింగ్ అరెస్ట్, క్లాంప్స్ అమర్చే పనులు జరుగుతున్న కారణంగా ఉదయం 9.00 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరఫరా ఉండదని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

రక్తదానంపై చైతన్యం రావాలి



రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి

- సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి

టెక్కలి: స్వచ్ఛందంగా రక్తదానం చేయడంపై యువతలో చైతన్యం రావాలని టెక్కలి సబ్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డి ఆకాంక్షించారు. పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో గురువారం టెక్కలిలో డివిజన్ స్థాయిలో నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో రక్తం అందజేయడానికి రక్తదాన శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలు రక్తదాన శిబిరాలను నిర్వహిస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు.

అనంతరం రక్తదానం చేసినవారికి ప్రశంసా పత్రాలు, పతకాలను అందజేశారు. కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ జేడీ ఎం.కిషోర్, డీడీ వి.జయరాజ్, జాతీయ అవార్డు గ్రహీత పి.చైతన్య తదితరులు పాల్గొన్నారు.

‘ఈనాడు’ దిగజారుడుతనానికి నిదర్శనం

- మండిపడిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు

కవిటి: రాష్ట్రంలో గత నాలుగేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, జరిగిన అభివృద్ధిపై ఈనాడు మీడియా సంస్థలు వాస్తవాలు వక్రీకరిస్తుండడం ఈనాడు దిగజారుడుతనానికి నిదర్శనమని వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్, జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ మండిపడ్డారు. మండలంలోని బల్లిపుట్టుగలో ఇటీవల అవాస్తవాలను ప్రచురించి ప్రభుత్వంపై బురదచల్లే చర్యలకు పాల్పడిన ఈనాడు పత్రిక ప్రతులను వైఎస్సార్‌సీపీ శ్రేణుల ఆధ్వర్యంలో గురువారం దగ్ధం చేశారు.

ఈనాడు అధినేత రామోజీరావు డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. గన్నవరంలో ఓవరాక్షన్ చేసిన టీడీపీ నేత పట్టాభికి, టీడీపీకి ఇమేజ్ పెంచాలనే దురుద్దేశంతో అవాస్తవాలను, పాత ఫొటోలను ముద్రించి పత్రికా విలువలను కాలరాశారని దుయ్యబట్టారు. కార్యక్రమంలో కంచిలి ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, కంచిలి పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రాందాస్, కంచిలి మండల కన్వీనర్ వజ్జ మృత్యుంజయరావు, కవిటి మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు పూడి లక్ష్మణరావు, వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ కార్యదర్శి పులకల శ్రీరాములు, ప్రేమ్‌కుమార్, ఐ.ప్రకాశరావుపట్నాయక్, పినింటి జయరావు తదితరులు పాల్గొన్నారు.

సంతబొమ్మాళి: ప్రభుత్వంపై తప్పుడు కథనాలు రాస్తూ ప్రజలను మభ్యపెడుతున్న ఈనాడు పత్రిక ప్రతులను గోవిందపురం గ్రామంలో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గురువారం దగ్ధం చేశారు. ప్రజలకు నేరుగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి ఈనాడు అధినేత రామోజీరావుకి కనబడడం లేదని దుయ్యబట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కెల్లి జగన్నాయకులు, కోత సతీష్, రెయ్యి రామిరెడ్డి, ఎం.అప్పారావు, ఎస్.భీమారావు, పి.రామకృష్ణ, ఎస్.రాజారావు, ఎం.భాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

‘ధ్రువపత్రాల సమస్య పరిష్కరించండి’



మంత్రి అప్పలరాజుకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: జిల్లాలోని బేడ బుడగ జంగం కులానికి ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయడంలో వస్తున్న సమస్యలను పరిష్కరించాలని ఆ కులానికి చెందిన నాయకులు కోరారు. ఈ మేరకు పలాసలోని మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును గురువారం కలిసి వినతిపత్రం అందించారు. ఆయనను కలిసినవారిలో వైకుంఠం, తవిటయ్య, చిన్నారావు, రమణ, బుడ్డు, మోతి, గురువులు, వీరాస్వామి, బొత్స షణ్ముఖరావు, శిష్టు గోపి తదితరులు ఉన్నారు.

ఆహ్వానం

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి మెహర్‌బాబా మందిరం వద్ద ఈనెల 25వ తేదీన మెహర్‌బాబా జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ మేరకు కార్యక్రమానికి హాజరవ్వాలని కోరుతూ మంత్రి సీదిరి అప్పలరాజుకు గురువారం ఆహ్వానం పలికారు.

సస్యరక్షణ చర్యలతో దిగుబడులు

సోంపేట: జీడితోటల్లో చిగురు, పూత, పిందె దశల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టడం వలన అధిక దిగుబడులు సాధించవచ్చునని ఉద్యానశాఖాధికారి పి.మాధవీలత తెలియజేశారు. మండలంలోని పాత్రకొండ గ్రామంలో జీడితోటలను గురువారం పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. పూత ఉధృతంగా వచ్చినప్పటికీ మంచు ప్రభావం అధికంగా ఉండడంతో టీ దోమ తాకిడి పెరుగుతోందన్నారు. టీ దోమ వలన పంటకు తీవ్రనష్టం కలుగుతుందని హెచ్చరించారు.

1ఎంఎల్ మోనోక్రోటోపాస్‌ను 1 లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సహాయ ఉద్యానశాఖాధికారులు లోలాక్షి, ఉష తదితరులు పాల్గొన్నారు.